క్లుప్తంగా

యాదవుల సంక్షేమమే లక్ష్యం



రాఘవపేటలో సభ్యత్వ నమోదులో పాల్గొన్న మల్లేశ్‌యాదవ్

మల్లాపూర్: యాదవుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్‌యాదవ్ అన్నారు. గురువారం రాఘవపేటలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల ఇన్‌చార్జీలు బోయిని సిద్దయ్య, బైరి రాకేశ్‌యాదవ్, జెల్ల ప్రసాద్, అందుగుల రమేశ్, బైర శేఖర్, అల్లె ఎల్లయ్య, నడపన్న, ఎర్రన్న, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుత అధికారిని నియమించాలి

కోరుట్ల రూరల్: మండలం నుంచి వెళ్తున్న 163వ నంబర్ జాతీయ రహదారి భూసేకరణ విభాగంలో బాధ్యతాయుత అధికారిని నియమించాలని మోహన్‌రావుపేట మాజీ సర్పంచ్ సరికెల్ల మల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఆ విభాగంలో తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న విశ్రాంత ఉద్యోగి రైతులతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ఆటపాటలతో అవగాహన



మల్యాలలో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

మల్యాల: మండల కేంద్రంతోపాటు ముత్యంపేట, బల్వంతాపూర్ గ్రామాల్లో గురువారం సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటలతో ప్రజాపాలన, కుటుంబ సర్వేపై అవగాహన కల్పించారు. రాగుల పరశురాం, ఎములవాడ మహిపాల్, పలిగిరి రాజేందర్, పంచరి ప్రవీణ్, భోగే అశోక్, రమేశ్, ప్రకాశ్, కారం రాజ్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి స్పందన



పరీక్షలు చేస్తున్న వైద్యుడు

రాయికల్: పట్టణంలోని శ్రీసత్య ఆస్పత్రిలో గురువారం కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, శ్రీసత్య ఆస్పత్రి ఎండీ ఉదయ్‌కుమార్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సిబ్బంది కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

మెట్‌పల్లిరూరల్: హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నేతలు ఆరోపించారు. ఆరు గ్యారంటీ పథకాల్లో మహాలక్ష్మీ పథకం మాత్రమే అమలుకు నోచుకుందని, మిగతా పథకాలను గాలికొదిలేశారని విమర్శించారు. పట్టణ అధ్యక్షుడు రమేశ్, అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి యాదగిరిబాబు, నాయకులు నవీన్, విజయ్, రమేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో ఇటీవల మృతిచెందిన కుటుంబాల సభ్యులను మాజీ మంత్రి ఈశ్వర్ పరామర్శించారు. నామాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కట్కం దేవయ్య భార్య వెంకటమ్మ, శాలపల్లిలో పొన్నం చంద్రయ్య, చెల్లోజి సత్యం ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఈశ్వర్ గురువారం ఆయా గ్రామాల్లో పర్యటించి మృతుల కుటుంబాలను కలిశారు. పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ పౌర సరఫరాల సంస్థ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ సత్తయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుపతినాయక్, మాజీ సర్పంచులు లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ముహమ్మద్ నబీ సోదరుడు అక్బర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు గురవారం పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు నసీర్, చిట్టి, రాజేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు పదోన్నతులు కల్పించాలి

జగిత్యాల: బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. గురువారం జ్యోతిబాపూలే వర్ధంతిని సంఘం కార్యాలయంలో నిర్వహించారు.

వార్షికోత్సవానికి అయ్యప్ప ఆలయం ముస్తాబు



ధర్మపురి: ధర్మపురిలో నిర్మించిన అయ్యప్ప ఆలయం 18వ వార్షికోత్సవానికి ముస్తాబైంది. ధర్మపురికి చెందిన భీమనాథి మంగ, అశోక్ దంపతులు ఇక్కడ ఆలయాన్ని నిర్మించిన విషయం తెల్సిందే. అప్పటినుంచి ఏటా అయ్యప్ప మాలధారులకు భిక్ష, అల్పాహారం పెడుతున్నారు. వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం అయ్యప్ప స్వామికి అరట్టు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

ప్రభుత్వ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్



మెట్‌పల్లిరూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన 70 రకాల వంటకాలు, చిరుతిళ్లను ప్రదర్శించారు. ఎంతో రుచికరంగా చేసి అబ్బురపరిచారు. ఫుడ్ ఫెస్టివల్‌కు హాజరైన మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వంటకాలను పరిశీలించారు. ప్రిన్సిపాల్, విద్యార్థులను అభినందించారు.

పోచమ్మ తల్లికి బోనాలు



రాయికల్: అల్లీపూర్ గ్రామంలో గురువారం పోచమ్మ తల్లికి గ్రామానికి చెందిన మహిళలు బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాప చల్లగా ఉండాలని, పాడిపంట బాగుండాలని కోరుకున్నారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు పండుగ విజయవంతం చేయాలి



ధర్మపురిలో మాట్లాడుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావణ్య



మెట్‌పల్లిరూరల్: రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు

ధర్మపురి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతు పండుగ కార్యక్రమానికి రైతులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య అన్నారు. ధర్మపురిలోని మార్కెట్ కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 28, 29, 30ల్లో అమిస్తాపూర్, మహబూబ్‌నగర్ జిల్లాలో రైతు పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారన్నారు. మూడు రోజులపాటు వ్యవసాయ ప్రదర్శనలు, 30న సాయంత్రం జరగనున్న రైతు వంగడ మహాసభకు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని అన్నారు. హమాలీలకు దుస్తులు పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ సంఘ నర్సింహులు, మార్కెట్ డైరెక్టర్లు, కార్యదర్శి భూమన్న తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నం: గురువారం నుంచి ఈనెల 30 వరకు రైతు పండుగ వేడుకలను నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద రైతు పండుగ వేడుకలను నిర్వహించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దుదిగాం గంగాధర్, మార్కెట్ కమిటీ సభ్యులు బాస శ్రావణ్, రమేశ్, తిప్పిరి అశోక్, శంకర్, శ్రీనివాస్, నాయకులు సుగుణాకర్‌రావు, కాట దశరథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

మెట్‌పల్లిరూరల్: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఇప్పటివరకు 10వేల క్వింటాళ్ల దొడ్డురకం ధాన్యం కొనుగోలు చేశామన్నారు. పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మేడిపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజాపాలనలో భాగంగా మండల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 28, 29, 30ల్లో రైతుల పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ తెలిపారు.

రైతు పక్షపాతి

మల్యాల: రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మల్లీశ్వరి–శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో గురువారం రైతు పండుగ నిర్వహించారు. వరలక్ష్మి, శ్రీదేవి, జగదీశ్, తోట్ల చంద్రశేఖర్, మ్యాక లక్ష్మణ్, ఆగాంతం వంశీ, శనిగరపు తిరుపతి, దేవయ్యగౌడ్, రైతులు పాల్గొన్నారు.

మల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రైతు పండుగ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలతతో కలిసి పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అంతడపుల నర్సయ్య, పూండ్ర లక్ష్మారెడ్డి, మిట్టపెల్లి జీవన్‌రెడ్డి, సుంకేట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుగ్గారం: మండల కేంద్రం నుంచి సిరివంచకోట మీదుగా వెల్గొండ వరకున్న రహదారి పూర్తిగా ధ్వంసమైంది. రోడ్డు నిర్మించిన తక్కువ కాలంలోనే రహదారి పలుచోట్ల చెడిపోయి అధ్వానంగా తయారైంది. నాసిరకంగా పనులు చేయడంతోపాటు ఈ మార్గంలో ఎక్కువగా కేజీవీల్స్ ట్రాక్టర్లు నడవడంతో రహదారి పూర్తిగా చెడిపోయింది. నూతన రహదారిని నిర్మించాలని మండలవాసులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
భోగ సతీశ్, ఏఈ, ఆర్అండ్‌బీ శాఖ, సెల్ నంబర్: 9515124563

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

జ్యోతిరావు పూలేకు నివాళి

గొల్లపల్లి: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సంఘం అధ్యక్షుడు కోమల్ల జలంధర్ మాట్లాడుతూ.. సమాజంలో అత్యధిక శాతంగా ఉన్న బలహీనవర్గాలు ఉన్నతంగా ఎదగాలని, సామాజిక, ఆర్థిక అసమానతలు ఉండకుండా అందరూ చదువుకొని జ్ఞానవంతులు కావాలని కృషి చేసిన మహనీయుడు పూలే అని అన్నారు. టౌన్ ప్రెసిడెంట్ ఐతరవేణి మల్లయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు బొండ్ల నాగరాజ్, బొండ్ల స్వామి, ఐతరవేణి రాకేశ్, రాజశేఖర్, పిట్టల గంగయ్య, ఐతరవేణి మధు, ఎల్లయ్య పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

కోరుట్ల: జ్యోతిరావు పూలేకు పట్టణంలోని జువ్వాడి భవన్‌లో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్‌గౌడ్, నాయకులు సత్యనారాయణగౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల: నివాళి అర్పిస్తున్న కృష్ణారావు

ఎస్పీని కలిసిన డీఎస్పీ



ఎస్పీకి పూల మొక్క అందిస్తున్న డీసీఆర్బీ డీఎస్పీ

జగిత్యాలక్రైం: జగిత్యాల డీసీఆర్బీ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సురేశ్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్క అందజేశారు.

న్యాయవాదులు..

జగిత్యాలజోన్: జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌ను జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులకు, జిల్లా పోలీస్ శాఖల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పేందుకు డిసెంబర్ 1న ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించాలని నిర్ణయించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డబ్బు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి భూమి రమణకుమార్, డీఎస్పీ రఘుచందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎస్సైకి అభినందన

మల్యాల: హిట్ అండ్ రన్ కేసులో వాహనాన్ని పట్టుకున్నందుకు ఎస్పీ అశోక్‌కుమార్ ఎస్సై నరేశ్‌కుమార్‌ను అభినందించారు. నూకపల్లి వద్ద ఒకరిని వాహనం ఢీకొని వెళ్లిపోగా.. సీసీ కెమెరాల ఆధారంగా వాహనాన్ని పట్టుకున్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నరేశ్‌కుమార్‌కు ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఈవో



జగిత్యాల: డీఈవో రాము గురువారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్ఠం చేసేలా చూడాలన్నారు. ఆయన వెంట సంఘం నాయకులు ఆనందరావు, నరేందర్‌రావు, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని చైతన్య కార్పొరేట్ పాఠశాలలో ఈటెక్నో, కరికులం, సీబ్యాచ్, ఐపీఎల్ అని పేరు చేసి పాఠాలు బోధిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు డీఈవోకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. నితిన్, రాకేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

డీఈవోను కలిసిన నాయకులు

జగిత్యాల: డీఈవో రామునాయక్‌ను గురువారం సీపీఎస్ఈయూ జిల్లా శాఖ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి మెరుగైన విద్య విద్యార్థులకు అందించాలని సూచించారు. అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్, సతీశ్, పవన్, రమేశ్, బోగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగిత్యాల: జిల్లాలో క్రీడారంగానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని డీఈవో రాము అన్నారు. గురువారం డీఈవోను అథ్లెటిక్స్ అసోసియేషన్ నాయకులు కలిశారు. క్రీడల వల్ల స్నేహభావం పెరుగుతుందని, విద్యార్థులకు క్రీడలు అందించాలని సూచించారు. ఎలేటి ముత్తయ్యరెడ్డి, రామదాసు, అంజయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదు

రాయికల్: మధ్యాహ్న భోజన పథకంలో ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి ఆనందరావు అన్నారు. గురువారం మండలంలోని కుమ్మరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింగని రాందాస్ ఉద్యోగ విరమణలో పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కన్నవేని మల్లారెడ్డి, నాయకులు గంగరాజం, నర్సయ్య, అభయ్‌రాజ్, రామస్వామి, సతీశ్, హరికృష్ణ, రాజేశం, సదాశివ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆనందరావు

రైతులతో సమావేశం

మల్యాల: మండలంలో ఎస్‌హెచ్‌సీ స్కీం కింద మట్టి నమూనాలు సేకరించడానికి గురువారం వ్యవసాయ అధికారి కె.చంద్రదీపక్ ఓబులాపురం గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. మట్టి సేకరణపై అవగాహన పెంపొందించారు. మట్టి ఆరోగ్య పత్రం ఎస్‌హెచ్‌సీ స్కీం కింద మట్టి నమూనాలు సేకరించడానికి యాసంగి 2024 కింద ఓబులాపురం, నూకపల్లి, రామన్నపేట, సర్వాపూర్, రాజారాం, మ్యాడంపల్లి గ్రామాలు ఎంపిక చేసినట్లు చంద్రదీపక్ తెలిపారు. ఏఈఓ కారుణ్యకుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు సీసీ కెమెరాల వితరణ

మేడిపల్లి: భీమారం మండలం మన్నేగూడం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు జనసేన పార్టీ నాయకులు సీసీ కెమెరాలు అందజేశారు. సుమారు రూ.35వేల విలువైన సీసీ కెమెరాలను అందించి అన్ని తరగతి గదుల్లో పెట్టించారు. ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, పాఠశాల చైర్మన్ దూలూరి కస్తూరి, యువకులు అందె ప్రవీణ్, తెలు రాజకుమార్, చెక్కరికోట నిరంజాన్, దువ్వ పవన్‌కళ్యాణ్, బొడ్డు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

రాయికల్: పట్టణంలోని 11వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం కౌన్సిలర్ మ్యాకల అనురాధ భూమిపూజ చేశారు.

విద్యార్థికి సన్మానం

మెట్‌పల్లిరూరల్: అథ్లెటిక్స్ జిల్లాస్థాయి జావెలిన్ త్రో పోటీల్లో సత్తా చాటిన వేంపేట మార్గదర్శి కాన్వెంట్ స్కూల్ 4వతరగతి విద్యార్థి పెంటపర్తి అశ్విత్‌ను బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న అశ్విత్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నాయకులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్, లచ్చయ్య, గంగనర్సయ్య, హరీశ్, నటరాజ్, గంగాధర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



అశ్విత్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

విద్యార్థులకు అభినందన

రాయికల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన జె.రుద్వేద్, బి.రుత్విక్, పి.కృష్ణ ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన నేషనల్ లెవల్ మార్షల్ ఆర్ట్స్‌లో పతకాలు సాధించగా.. గురువారం కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌లో చదువుకుంటున్న మైత్రి ఎస్జీఎఫ్ అండర్–14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. ఈనెల 29న హుజూరాబాద్‌లో జరిగిన జోనల్‌స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. డైరెక్టర్ హరిచరణ్‌రావు అభినందించారు.



నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి

జగిత్యాలరూరల్: నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. బాలపల్లి గ్రామానికి చెందిన మెడపట్ల అంజలి మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా.. సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2.75లక్షల విలువైన ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి అందజేశారు. మెడపట్ల మల్లేశం, నర్సయ్య, తోట తిరుపతి, గంగరాజం, రమేశ్, సురేశ్ పాల్గొన్నారు.



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం

జగిత్యాలటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్, జిల్లా కన్వీనర్ మాడవేని సునీల్ అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ జిల్లాకేంద్రంలోని పటేల్ చౌక్‌లో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడవక ముందే 886మంది విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌కు గురయ్యారని, 51మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. జోనల్ ఇన్‌చార్జి రాపాక నిఖిల్, నందు, విష్ణువర్ధన్, సిద్దు, విగ్నేశ్ పాల్గొన్నారు.

మార్కెట్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

కథలాపూర్: కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు అండగా ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేయగా.. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి హరిప్రసాద్, డైరెక్టర్లు వాకిటి రాజారెడ్డి, కారపు గంగాధర్, ఎండీ.హఫీజ్ తదితరులు ప్రమాణం చేశారు. ఎన్ఆర్ఐ సెల్ నాయకులు భైరదేవ్‌యాదవ్, చెదలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

మేడిపల్లి: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో గోవిందారం గ్రామానికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను 8 మంది లబ్ధిదారులకు గోవిందారం మాజీ సర్పంచ్ కారండ్ల మధుకర్ అందజేశారు. వనపర్తి దశరథం, రాగిటి గంగాధర్, బండపల్లి గణేశ్, భూమలింగం పాల్గొన్నారు.